అరకు కాఫీని ప్రశంసించిన ప్రధాని

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : అరకు కాఫీని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రశంసించారు. ఆదివారం జరిగిన మన్ కి బాత్ 111వ ఎపిసోడ్ కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని మోడీ అరకు కాఫీ గురించి మాట్లాడారు. దేశంలోని అనేక ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందని, అందులో అరకు కాఫీకి మరింత డిమాండ్ తో పాటు మంచి ఆదరణ, గుర్తింపు ఉన్నాయని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో లక్షన్నర మందికి పైగా గిరిజనులు కాఫీ పంట పండిస్తున్నారని తెలిపిన ప్రధాన మంత్రి అరకు కాపీకి మంచి సువాసన, రుచి ఉన్నాయని, గతంలో విశాఖపట్నం పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి అరకు కాపీ రుచి చూసిన విషయం గుర్తు చేశారు. ఎన్నో గ్లోబల్ అవార్డులు పొందిన అరకు కాపీ ఢిల్లీ జి20 సమ్మిట్ లోనూ ప్రాచుర్యం పొందిందన్నారు

సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొనాలి
మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ

విశాలాంధ్ర - గంగవరం : ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అరకు పార్లమెంట్, నియోజకవర్గ, మండల, బూత్ లెవెల్ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ కోరారు. రాష్ట్రస్థాయిలో 65 లక్షల 18 496 పింఛ న్లను ఒకేరోజు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో పాటు ఇతర శాఖల క్షేత్రస్థాయి ఉద్యోగులను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ నెల నుంచి 4 వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పిన విధంగా మూడు నెలల కు సంబంధించి 3000 రూపాయలు, జూలై నెలకు సంబంధించి నాలుగు వేల రూపాయలు మొత్తం కలిపి జూలై నెలలో ఏడు వేల రూపాయలు పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు.

అరకు కాఫీకి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది చంద్రబాబు

విశాలాంధ్ర - అనంతగిరి : దేశ రాజధాని ఢిల్లీలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన్‌కీ బాత్ 111వ ఎపిసోడ్లో ప్రధాని మోదీ అరకు కాఫీ ప్రస్తావన తెచ్చారు. దేశంలోని అనేక ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉంది. అలాంటి వాటిలో అరకు కాఫీ ఒకటి. అల్లూరి జిల్లాలో 1.5 లక్షల మంది గిరిజనులు పండిస్తారు. దీని రుచి, సువాసన అద్భుతం. గతంలో విశాఖ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి కాఫీ రుచి చూశారని ఎన్నో గ్లోబల్ అవార్డులు పొందిన ఈ కాఫీ ఢిల్లీ జి20 సమ్మిట్లోనూ ప్రాచుర్యం పొందింది అని చెప్పారు అరకు కాఫీలో ఉన్న ప్రాముఖ్యతను గడిచిన వైసిపి ప్రభుత్వం లో అరకు కాఫీ కోసం వాటి ఉప్పత్తులు కోసం గాని ఎక్కడా ప్రస్తావన లేదని అన్నారు అరకు కాఫీ ప్రాముఖ్యతను చాటి చెప్పి ప్రశాంషించిన ప్రధాన మంత్రి కి ప్రత్యేక ధన్య వాదములు తెలుపుతున్నామని మాజీ మంత్రి టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు కాఫీ ఉత్పత్తికి రైతులకు పూర్తి సహకారం అందిస్తూ అరకు కాఫీని దేశం అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసిన వ్యక్తి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడని అనేక సందర్భాలో అరకు కాఫీ కోసం నాణ్యతగా ఉన్న కాఫీ దేశంలో ఉన్న కాఫీలో నాణ్యత గల కాఫీ అరకు కాఫీ అని అనేక సందర్భాలో ప్రస్థావించిన ఘనత చంద్రబాబుదేనని భవిష్యత్తులో రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాద్యత తీసుకుంటుందని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆశభావం వ్యక్తం చేశారు.

ఉప సర్పచ్ అధ్వర్యంలో డ్రైనేజీ పూడికతీత పనులు

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలం గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ అధ్వర్యంలో పంచాయతీ లోని పలు కాలనీ లో డ్రైనేజీ కాలువలు పూడిత తీత పనులు చేపట్టారు. వర్షాలు గత రెండు రోజుల నుండీ కురవడంతో కాలువలో బురద, చెత్త పేరుకుపోయి ఉండంతో ఉప సర్పంచ్ నిలిచిన చెత్త చెదారాన్ని తొలగించి, వరదల నీరు కాలువలు శుభ్రం చేయించారు. కాలువలు శుభ్రం చేయడంతో పలువురు సర్పంచ్, ఉపసర్పంచ్ లకు హర్షం తెలిపారు.

సామాజిక పెన్షన్ల పండగ నేడే

విశాలాంధ్ర - చింతపల్లి : సామాజిక పెన్షన్ల పండగ నేడే అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, ఆ పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్ అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పెన్షన్ పథకాన్ని 4000 రూపాయలకు పెంచుతూ మొదటి దస్త్రంపై సంతకం చేయడమే గాక నేడు (జూలై 1) ఆ పెంచిన పెన్షన్ తో పాటు వైకాపా ప్రభుత్వంలో జరిగిపోయిన మూడు నెలలకు సంబంధించి వెయ్యి రూపాయల చొప్పున 3000 రూపాయలను కలిపి నేడు సామాజిక పెన్షన్ లబ్ధిదారులకు ?7,000 అందించడం శుభ పరిణామం అన్నారు. గత ప్రభుత్వంలో వైకాపా ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయకుండా ప్రతిఏటా 250 రూపాయలు చొప్పున పెంచుతూ ఐదేళ్లలో మరలా సార్వత్రిక ఎన్నికల నాటికి మూడు వేల రూపాయలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వలె ప్రజలకు హామీ ఇచ్చి ఏమార్చకుండా ఇచ్చిన హామీని అక్షరాల అమలు చేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. అనుభవాన్ని రంగరించి సార్వత్రిక ఎన్నికల సమరంలో ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలతో పాటు పెన్షన్ పెంపుదలను ప్రకటించి ప్రజల మన్ననలను ఎన్డీఏ కూటమి చూరగొందన్నారు. అనుభవం ఉన్న ముఖ్యమంత్రిగా ఒకవైపు అభివృద్ధిని, మరోవైపు సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకువెళ్లే సత్తా గలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అటువంటి అనుభవజ్ఞుని పరిపాలనలో నేడు ప్రతి ఇంట పెన్షన్ల పండగ జరుగుతుందన్నారు. లబ్ధిదారులైన ప్రతి ఒక్కరి కుటుంబంలో నేడు సంతోషం వెల్లి విరుస్తుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

వాస్తవాలు తెలుసుకోని మాట్లాడాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు ఇంట్లో బుర్రక కన్నారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ శ్రీరామగిరి శ్రీ సుందర సీతారామస్వామి పుణ్యక్షేత్రంలో విగ్రహాల చోరి గురించి మాట్లాడుతున్న సిపిఎం పార్టీ మండల కమిటీ నాయకులు వాస్తవలు తెలుసుకొని మాట్లాడలనీ, గతంలో జరిగిన మొదటి చోరీ 30/10/2006 న కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో జరిగినది ఇది వాస్తవం. రెండవ సారి జరిగిన చోరి 12/01/2020న వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగినది. అలాగే మూడవసారి జరిగిన చోరి 28/06/2024 న జరిగిన చోరి గత ఛైర్మన్ హాయం లోనే జరిగినది మేము ఛైర్మన్ ను నియమించలేదు. శ్రీరామగిరి దేవస్థానానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి కార్యక్రమాలు జరిగినాయి. దేవస్థానాల అభివృద్ధి చేయడమే మా తెలుగుదేశం పార్టీ ధ్యేయం మంచి చేయడమే కానీ చెడు చేయడం మా తెలుగుదేశం పార్టీకి తెలియదన్నారు. అలాగే దొంగతనం చేసిన వ్యక్తులు ఎటువంటి స్థాయి వ్యక్తులు అయినా సరే సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వి ఆర్ పురం తెలుగు దేశం పార్టీ మండల కమిటీ కోరడమైనది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల కమిటీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ నుంచి ఏపీ టూరిజానికి నోటీసుల జారీ

విశాలాంధ్ర - అనంతగిరి : కిచెన్ షెడ్డు డ్రైనేజీ మురుగు కాలువ మార్చాలని స్థానిక సర్పంచ్ సోమ్మెల, రూతు ఆదేశాల మేరకు పంచాయతీ డీడీఓ సెక్రటరీ, శ్రీనువాసు రెడ్డి నోటీసుల జారీ చేశారు హరిత హిల్ రిసార్ట్స్ లో ఉన్న కిచెన్ నుంచి వచ్చే మురుగు ను కాలువలో వదిలిన ఇతర చెత్తసదరం దుర్వసనం ద్వారా వెదజల్లుతున్నడం తో600 మంది ఉన్న బాలికల పాఠశాల టు. పిఎస్ సి విడీ.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు ,అలాగే పశువైద్యా శాఖ కార్యలయం తో పాటు ప్రభుత్వ జూనియర్ కాలశాలలో చదివే విద్యార్థులు గుప్పున వెద్దజల్లే దుర్వాసనంతో ముక్కు ముసుకుంటు భరించలేని స్థితితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే పిహెచ్సి వీధికి వర్షాకాలంలో ఆ మురుగు నీరు అంతా గ్రామంలో చేరి దోమల బెడిద్దతో మలేరియా ఇతర వ్యాధులకు గురవుతున్నారని తక్షణమే ఈ మురుగు కాలువ టూరిజనికి కింద భాగం వైపు మళ్ళించాలని నోటీసులో పేర్కొని నోటీసు జారీ చేశారు.

సొంత పంచాయతీలో ఎమ్మెల్యేకి బ్రహ్మరథం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రంప చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి ఎం శిరీష దేవి,ఆమె భర్త తెలుగు యువత అధ్యక్షులు విజయ బాస్కర్ ఎన్నికల్లో నెగ్గిన తరువాత మొదటిసారిగా ఆమె సొంత గ్రామమైన గింజర్తి గ్రామానికి వచ్చిన ఎమ్మె ల్యేకి, ఆ గ్రామ ప్రజలతో పాటు తంటీకొండ పంచాయితీ ప్రజలు బ్రహ్మరథం పట్టారు, తంటికొండ, ఒట్టిగడ్డ, ఎర్రంపాడు,గింజర్తి గ్రామాల్లో ప్రజలు పూలమాలలు వేసి, ఘనంగా నీరాజనాలు పలికారు . అనంతరం గింజర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మానసభ కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ క్రమంలో ఎమ్మెల్యేగా శ్ శిరీషదేవి,బాస్కర్ లను ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడారు, తదనంతరం ఎమ్మెల్యే,ఆమె భర్త సభనుద్దేశించి ప్రసంగించార. ఈ కార్యక్రమంలో తంటికొండ, ఒట్టిగడ్డ ఎర్రంపాడు,గింజర్తి గ్రామాలకు చెందిన ప్రజలు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వైకాపా ప్రజా ప్రతినిధులు భాగస్వాములవ్వండి
ఎంపీపీ కోరాబు అనూష దేవి

విశాలాంధ్ర - చింతపల్లి : సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండలంలోని వైకాపా సర్పంచులు, ఎంపీటీసీలు విధిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్ అందేలా చూడాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ప్రోటోకాల్ ప్రకారం ఆయా పంచాయతీలలో ఉన్న వైకాపా సర్పంచ్ లు, ఎంపీటీసీల చేతుల మీదుగా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించవలసిన అవసరం ఉన్నందున ప్రతి సర్పంచ్, ఎంపీటీసీ విధిగా సామాజిక పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు.

బొబ్బిలి, పార్వతీపురం ఎమ్మెల్యేలను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎన్‌సిఎస్ కర్మాగార ఉద్యోగులు, కార్మికులు

విశాలాంధ్ర - సీతానగరం : బొబ్బిలి పార్వతీపురం ఎమ్మెల్యేలు బేబీనాయన, విజయ్ చంద్రలను లచ్చయ్యపేట ఎన్‌సిఎస్ కర్మాగార ఉద్యోగులు, కార్మికులు శనివారం కలిసి దుశ్శాలువాకప్పి, బోకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ సి ఎస్ కర్మాగారంలో తమకు గతంలో రావాల్సిన బకాయిలను ఇప్పించే చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతీ ఉద్యోగికి సేవలే చిరస్థాయిగా నిలుస్తాయి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఉద్యోగిగా విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ డి అండ్ హెచ్ సెక్షన్ సూపరిండెంట్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన ఆవాల సూర్యనారాయణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగిగా విధులలో చేరినప్పటి నుంచి ఒత్తిడి, వడి దుడుకులను ఎదుర్కొని ఉద్యోగ కాలం పూర్తి చేయడం వరమని అన్నారు. సర్వీసులో విధుల్లో చూపిన నిబద్ధత, సమర్థతలే గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. సమర్థత గల అధికారిగా గుర్తింపు పొందినందున నూతన జిల్లాలోని పాచిపెంటలో నియమించానన్నారు. అందుకు అనుగుణంగారి సర్వే పనుల పూర్తిలో భాద్యతలను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. విశ్రాంతి అనంతరం కుటుంబం సభ్యులతో అధిక సమయం వెచ్చించి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం దుస్సలువతో ఆవాల సూర్యనారాయణ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.కేశవ నాయుడు, ఎస్ డిసి ఆర్.వి.సూర్యనారాయణ, ఆర్డీఓ కె.హేమలత, రెవెన్యూ సంఘ అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి, రెవెన్యూ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

మన్యం జిల్లాకు సుజుకి సేవలు విస్తృతం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : సుజుకి ద్విచక్ర వాహన సేవలను పార్వతీపురం మన్యం జిల్లాకు విస్తృతం చేసి ద్విచక్ర వాహన వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పార్వతీపురం జిల్లా కేంద్రంలో తమ శాఖను ఏర్పాటు చేయడమైనదని, వేణుగోపాల సుజుకి షోరూం జనరల్ మేనేజర్ ప్రవీణ్ తెలియజేశారు. పార్వతీపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుజుకి షోరూం శాఖను ఏరియా సేల్స్ మేనేజర్ పి వంశీకృష్ణ రెడ్డి, సర్వీసెస్ ఏరియా మేనేజర్ జి రాజశేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలు యాక్సెస్ 125, బర్గ్ మెన్, అవెన్యూ వంటి మోడల్ లను ఎక్కువగా ఆదరిస్తున్నారని. వాటికి సంబంధించిన వినియోగదారులు కూడా ఎక్కువగా ఉండటం వలన వారికి అందుబాటులో ఉండడం కోసం జిల్లా కేంద్రంలో నూతన శాఖను ఏర్పాటు చేయడమైనదని తెలియజేశారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ జి అభిరామ్ స్థానిక బ్రాంచ్ మేనేజర్ శంకరరావు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఇంటి వద్దకే పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : నేడు మున్సిపాలిటీలోని 30 వార్డుల్లో 15 సచివాలయాల పరిధిలో వృద్ధాప్య, అభయహస్తం, దివ్యాంగుల, వితంతు, ట్రాన్స్ జెండర్, ఒంటరి మహిళ, చర్మకారులు, డప్పు కళాకారులు, కళాకారులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు వైద్య అవసరాల కొరకు పింఛన్లు తదితర 5,526 మంది కి 3 కోట్ల 77 లక్షలు మొత్తం జూలై నెల పింఛన్ పంపిణీ కార్యక్రమం కొరకు ప్రభుత్వం మంజూరు చెయ్యగా జూలై 1 ఉదయం 6 గంటల నుండి పింఛన్ పంపిణీ చేయుటకు గాను సచివాలయ సెక్రటరీలు అందరూ పింఛన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వడం జరుగుతుందని అందుకు తగు సిబ్బందిని ఏర్పాట్లు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి క్లస్టర్ కు సంబంధించి మ్యాపింగ్ చేయడం జరిగిందని, ప్రతి ఉద్యోగి 50 పింఛన్లు పంపిణీ చేసే విధంగా సర్దుబాటు చేయడం జరిగిందన్నారు. కావున పెన్షన్ దారులందరూ వారి ఇల్ల వద్దనే ఉండి పింఛన్ తీసుకోవాలని కోరారు.

ఘనంగా హెచ్‌ఎం శివున్నాయుడు పదవీ విరమణ సన్మానం

ముఖ్య అతిథులుగా హాజరైన పార్వతీపురం, బొబ్బిలి ఎమ్మెల్యేలు విజయ్‌చంద్ర, బేబీనాయన

విశాలాంధ్ర - సీతానగరం : 40 ఏళ్ల సుదీర్ఘ ఉపాధ్యాయ సర్వీసులో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ విద్యా ర్థులుగా తీర్చిదిద్ది, ఎంతోమందిని ఉన్నతస్థాయికి తీసుకువెళ్లిన మరడాన శివున్నాయుడు మాస్టారు సేవలు ఎంతో అభినందనీయమని పార్వతీపురం, బొబ్బిలి శాసన సభ్యులు బోనెల విజయ్ చంద్ర, బేబీనాయనలు తెలిపారు. ఆదివారంనాడు మండలంలోని నిడగల్లు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రాంగణంలో పదవీ విరమణచేసిన నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరడాన శివున్నాయుడు మాస్టారుకు స్వగ్రామంలో ఘనంగా పౌరసన్మాన కార్యక్రమంను పండగవాతావరణంలో నిర్వహించారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జి. భారతీయ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పార్వతీపురం, బొబ్బిలి శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర, బేబీనాయనలు పాల్గొని మాట్లాడారు. వృత్తినే దైవంగా భావించే వ్యక్తి శివున్నాయుడని, వృత్తితోపాటు ప్రవృత్తిగా సామాజిక సేవలో, యూనియన్లో కూడా ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల బాగోగులను కోరుకునే వ్యక్తి శివున్నాయుడన్నారు. తన సర్వీసులో స్వగ్రామంలో కూడా ఆరేళ్లపాటు సేవలందించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఎమ్మెల్యేలు ఇద్దరు ఆయనను ఘనంగా సత్కరించారు. పలువురు విద్యాశాఖ అధికారులు, వివిధ సంఘాల నేతలు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆయనను ఘనముగా సత్కరించారు. వారంతా మాట్లాడుతూ ఆయన సర్వీసులో ఉత్తమ విద్యను అందించడమే కాకుండా సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా ఆయన మంచి పేరు విద్యార్థులసమస్యలు,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తనదైన శైలిలోకృషి చేసేవారని తెలిపారు. మెరకముడిదాం, సీతానగరం మండలాల్లో ఆయన ఆయన కృషి మరువ లేనిదని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘంలో మండల అధ్యక్షుడిగా, జిల్లా, రాష్ట్రస్థాయి కౌన్సిలర్ గా సుదీర్ఘ కాలం సేవలు అందించారని సంఘనేతలు తెలిపారు. సన్మాన గ్రహీత శివున్నాయుడు మాస్టారు మాట్లాడుతూ తనకు ఈరోజు జరిగిన సన్మానం, సత్కారం మరువలేని సంఘటనని, తనజీవితంలో ఇదొక అదృష్టముగా భావిస్తున్నట్లు తెలిపారు. తానుచదువుకున్న పాఠశాలలోనే చివరి రోజుల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేయడం, ఇక్కడే పదవీవిరమణ చేయడం, ఇక్కడే తనకు ఘనంగా పౌర సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఇద్దరు ఎమ్మెల్యేలు తన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగాఉందని, కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు, విద్యార్థినీ విద్యార్థులకు, పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భార్య అన్నపూర్ణ, కుమారుడు- కోడలు సతీశ్ కుమార్, మహాలక్ష్మి, కుమార్తె- అల్లుడు పోలశిరీష వెంకట మురళీ కృష్ణ, కుటుంబ సభ్యులు చుక్క అరుణకుమారి శ్రీరాములు నాయుడు (తహశీల్దార్ పాడేరు), మద్రాపు పార్వతి ముసలినాయుడులతో జిల్లా విద్యాశాఖాధికారి జి. పగడాలమ్మ, ఉప-విద్యాశాఖాధికారి బి.రాజకుమార్, ఎంతఓలు సూరిదేముడు, వెంకటరమణలు గ్రామపెద్దలు రాయిపల్లి ఆరుద్ర, తోడబండి సూర్యనారాయణ, శనపతి ప్రసాద పాత్రుడు, గాజాపు శ్రీను, తాతబాబు, బర్ల వెంకటరమణ, పాటి శ్రీనివాసరావు, కె.ఉషారాణి, వెలమల లక్షుమునాయుడు, డాక్టరు చింతల చలపతిరావు,తహశీల్దార్ చుక్క అరుణకుమారి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీనివాసరావు,ధనంజయరావు, మురళీ మోహనరావు, బాలకృష్ణ, తవిటి నాయుడు, దాసరి వెంకట నాయుడు,హెచ్‌ఎంలు శంకరరావు, ప్రసన్నలక్ష్మి, తవిటి నాయుడు, రామకృష్ణ, ఎస్ ఎల్ పాత్రుడు, ఎక్సైజ్ సీఐ తెంటు వెంకట అప్పలనాయుడులు, టిడిపి సీతారాం, హరి, భానుప్రసాద్, వేణుగోపాలనాయుడు, అరవింద్ కుమార్ ,వెంకట నాయుడులు, వివిధపాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, పూర్వవిద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు, క్రేజీ ఫ్రెండ్స్,శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆయనకు ఉన్నత పాఠశాల నుండి ఉపాధ్యాయులు, సిబ్బంది భారతి, మనోజ్, లక్ష్మి, చూడామణి, సతీష్ రాజు, గోపీనాథ్, కిషోర్ కుమార్, నాగేశ్వరరావు, పైడిపు నాయుడు, సింహాచలం, మాధవరావు, పార్వతి, రమణరాజు, రమేష్, పైడిరాజు, గౌరీనాథ్, సింహాచలం, బోస్, ప్రసాద్, శ్రావణి, శ్రీనివాసరావు, కృష్ణ, కుమారి, సుస్మిత, నందినిలు ఘనంగా సన్మానించి మాస్టారు సేవలను కొనియాడారు.

ఆర్టీసీ బస్సును ఢీ కొన్నలారీ.. ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని కాసాపేట గ్రామానికి దగ్గరలో ఆదివారం సాయంత్రం బొబ్బిలి నుండి పార్వతీ పురం వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొనడంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్, ఇద్దరు పాసింజర్లకు గాయాలయ్యాయి. పార్వతీపురం డిపోకు చెందిన డ్రైవర్ కె దండాసికు, బస్ లో ప్రయాణికులైన పెదపెంకి గ్రామానికి చెందిన మరిశర్ల పైడితల్లికి, మద్రాపు విజయ్ కుమార్ కు గాయాలు తగలగా వెంటనే పార్వతీపురం ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికులను దింపి బస్సునెమ్మదిగా వెళ్తున్న సమయంలో వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొన్న సమయంలో బస్సులో డ్రైవర్ కు వెనుక ఉన్న అద్దంతగిలి గాయాలు కాగా, ప్రయాణికులకు బస్ లో ఉన్న రాడ్స్ తగిలి గాయాలయ్యాయి. సంఘటన తెలుసుకున్న వెంటనే స్థానిక పోలీసులతో పాటు ఆర్టీసి అధికారులు కూడా సంఘటన స్థలాన్ని సందర్శించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ లంక శ్రీనివాసరావు తెలిపారు. ఇదిఇలా ఉండగా ప్రమాదం జరిగిన తర్వాత బలిజపేట నుండి పార్వతిపురం వస్తున్న పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అక్కడఆగి ప్రమాదం జరిగిన తీరును కండక్టర్ ను, తోటిప్రయాణికుల నుండి తెలుసుకొని గాయాలు తగిలిన వారికి మెరుగైన వైద్య సదుపాయాన్ని అందించాలని పార్వతీపురం వైద్య అధికారులను ఆదేశించారు.

ఎంపీడీవో గుంటుకు జగదీష్ కుమార్ పదవీ విరమణ

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : ఆదివారం గుమ్మ లక్ష్మీపురం మండల ఎంపీ డీవో గుంటుకు జగదీష్ కుమార్ పదవీ విరమణ కార్య క్రమం పంచాయతీ కార్యదర్శుల సంఘం, ఎంపీడీవో సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో బి రామారావు మాట్లాడుతూ విధి నిర్వహణలో విశిష్టమైన సేవలు అందించి ప్రజల అందరి మన్నలు పొంది కుటుంబ కోసం అహర్నిశలు శ్రమించి, ప్రజల బంగారు భవిష్యత్తు కోసం కృషి చేశారు. మీ భావి భవిష్యత్తు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బి రామారావు, ఎంపీపీ దీనమయ్య, ఎండిఓ, జి గిరిబాబు, ఎన్ గోపాలరావు, జెడ్ పి టి సి రాధిక, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

లారీ ఢీకొని మహిళకు గాయాలు

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక హనుమాన్ కూడలి వద్ద ఆది వారం సాయంత్రంలారీఢీకొని మహిళకు గాయాలయ్యాయి. క్షతగా త్రురాలు బలిజిపేట మండలం అజ్జాడ గ్రామా నికి చెందిన కల్యాణిగా గుర్తించారు. ఆమెను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు సీతంపేట మండలంలో 8135 పెన్షన్‌లు పంపిణీకి సిద్ధం : ఎంపీడీవో గీతాంజలి

విశాలాంధ్ర - సీతంపేట : మండలంలో నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేయనున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి మండలంలో 53 పంచాయతీల పరిధిలో 8135 మంది లబ్ధిదారులు పెన్షన్ తీసుకున్నందుకు సిద్ధంగా ఉన్నారని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. అర్హులైనటు వంటి వారందరూ ప్రభుత్వం ప్రకటించిన నాలుగు వేల రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలు లబ్ధిదారులకు జూలై 1వ తేదీ సోమవారం అందించడం జరుగు తుందన్నారు. ఇకనుండి ప్రతినెల 4000 రూపాయలు వృద్ధాప్య పెన్షన్ అందించడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి గుమ్మిడి

విశాలాంధ్ర - సాలూరు : మండలంలో కొత్తవలస పంచాయతీ కేంద్రంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలను గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమపాఠశాలలో ఎంత మంది విద్యా ర్థులు విద్యనభ్య సించు తున్నారో ప్రధానో పాధ్యాయులు సంధ్యారాణిని అడిగి తెలుసు కున్నారు. 630 మంది విద్యార్థులు ఉన్నారని హెచ్ ఎం తెలిపారు. అనంతరం విద్యార్థినులతో మంత్రి మాట్లాడారు.మెనూ ప్రకారం మంచి భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థిలను ప్రశ్నించారు. ఆతరువాత మధ్యాహ్న భోజనానికి సిద్ధం చేసిన వంటకాలను పరిశీలించారు. వంటకాలను రుచి చూడటమే కాకుండా 630 మంది విద్యార్థులకు వండిన ఈ చికెన్ సరిపోతుందా అని హెచ్ఎంని అడిగారు. ఎన్ని కేజీలు వండారు అని అడిగి తెలుసుకున్నారు.70 కేజీలు చికెన్ వండటమే కాకుండా అనారోగ్యం తో బాధపడుతున్న విద్యార్థులకు తోటకూర కూడా వండించామని ఆమె తెలిపారు. అనంతరం 8 తరగతి విద్యార్థిని చేత ఇంగ్లీషు పాఠ్య పుస్తకంలో ఉన్న పాఠ్యాంశాన్ని చదవించారు. ఇంగ్లీషు చదవడానికి విద్యార్థిని ఇబ్బంది పడటంతో విద్యార్థుల విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. ఇప్పటి నుండి ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన విద్యను అందిస్తే పదవతరగతి సక్రమంగా చదివి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు.విద్యార్థులు అందరూ జీవితం లో ఉన్నతస్థాయి లో ఉండే విధంగా ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని నిరంతరం సాధన చేయాలన్నారు.మెనూ అమలులో అలసత్వం ఉండకూడదని, విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని హెచ్ ఎం సంధ్యారాణికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్,తెదేపా నాయకులు కరిబుగత. భాస్కరరావు, ఆముజూరి. శ్రీను, ఎక్కుడు గణపతి తదితరులు ఉన్నారు.

రాములోరి గుడిలో వరుస చోరీలపై విచారణ జరిపించాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : పవిత్ర పుణ్య క్షేత్రం రెండవ భద్రాద్రి గా పేరుగాంచిన మండలంలోని శ్రీ రామగిరి శ్రీ సుందర సీతారామ స్వామి వారి దేవాలయం లో వరుస చోరై ఘటనల పై ప్రభుత్వం విచారణ జరిపించాలని మండల సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు మొదటి దొంగతనం జరిగి ఎంతో విలువైన పంచంలోహ విగ్రహాలు మాయం కావడం. మరల ఇప్పుడు అదే పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే మరో దొంగతనం జరగడం ఆశ్చర్యం గా ఉందని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చినబాబు అన్నారు. శనివారం నాడు స్థానిక ఎంపీపీ కారం. లక్ష్మి మండల సీపీఎం పార్టీ నాయకత్వం ఆధ్వర్యంలో శ్రీరామగిరి దేవస్థానం లో పూజారి , ఎండోమెంట్ సిబ్బంది సమక్షంలో గుడిని పరిశీలించి దొంగ తనం జరిగిన విధానాన్ని, ఏమేమి వాహనాలు పోయాయో అడిగి తెలుసు కు న్నారుఅనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం అయిన పుణ్యక్షేత్రంలో వరుస దొంగతనాలు జరగడం విలువైన విగ్రహాలు,వాటి వాహనాలు మాయం కావడం బాధాకరమని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విచారణ చేపట్టి దోషులు ఎంతటి వారైనా పట్టుకొని శిక్షించాలని కోరారు.మండల తెలుగుదేశం పార్టీ నాయకత్వం , ప్రభుత్వం ద్వారా విచారణ జరిపించి నిజా నిజాలను బయటకు తీసి వారి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని,ప్రజల అనుమానాలను నివృత్తి చేసి నిజాయితీని నిరూపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులి సంతోష్, గ్రామ పెద్దలు,గుండిపూడి లక్ష్మణరావు, ఆత్మకూరి కాంతారావు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్. రేపు బాలరాజు. కారం సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర - ఎటపాక : ఎన్డి ఏ కూటమి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ల పంపిణీ జరుగుతుందని జనసేన మండల అధ్యక్షులు మారాసూ గంగాధర్ ఓ ప్రకటలో తెలిపారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత నెల గడవక ముందే 3000 ఉన్న పెన్షన్ కాస్త 4000 చేసి అలాగే ఎప్పుడైతే వాగ్దానం చేశారో అప్పటినుంచి ఉన్నటువంటి మూడు నెలల పెండింగ్ కూడా 3000 కలుపుకొని అతిపెద్ద మొత్తంలో 7000 రూపాయలు ఒక్కసారిగా రాష్ట్ర ప్రభుత్వం కూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అలాగే ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయ కత్వంలో వారి యొక్క ఆదేశాల మేరకు నేడు (సోమవారం)రోజున పెరిగిన వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్ 7000 ఇవ్వడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జనసేన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు వారి వారి పరిధిలో ఉన్నటువంటి సచివాలయ సిబ్బందితో రేపు ఉదయం 6 గంటల నుంచి పాల్గొని చంద్రబాబు నాయుడు గారి పవన్ కళ్యాణ్ గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం తెలుగుదేశం జనసేన పార్టీ ల నాయకులు సమన్వయంతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని చంద్రబాబు నాయుడు పవన్కళ్యాణ్ నరేంద్ర మోడీ ఈ త్రిమూర్తుల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అభివృద్ధి మార్గంలో పయనిస్తుందని యువతకు విద్య ఉపాధి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని పారిశ్రామికంగా అభివృద్ధి చెబుతుందని ఐటిరంగం అభివృద్ధి చెందుతుందని పోలవరం అమరావతి రాజధాని పూర్తవుతాయని రానున్నవన్నీ మంచి రోజులేనని పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెన్షన్స్ పంపిణీ కార్యక్రమం

విశాలాంధ్ర - సీతంపేట : పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ఉదయం 8:00 గంటలకు సీతంపేట మండలం వలగెడ్డ గ్రామంలో పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు నేడు అనగా జూలై 1వ తేదీ సోమవారం ఉదయం ప్రభుత్వం ప్రకటించిన నాలుగు వేలు మరియు 3000 కలిపి 7000 రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు .పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని అన్నారు.

సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి

విశాలాంధ్ర - పార్వతీపురం : ఉద్యోగిగా విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ డి అండ్ హెచ్ సెక్షన్ సూపరిండెంట్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన ఆవాల సూర్యనారాయణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగిగా విధులలో చేరినప్పటి నుంచి ఒత్తిడి, వడి దుడుకులను ఎరుర్కొని ఉద్యోగ కాలం పూర్తి చేయడం వరమని అన్నారు. సర్వీసులో విధుల్లో చూపిన నిబద్ధత, సమర్థతలే గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. సమర్థత గల అధికారిగా గుర్తింపు పొందినందున నూతన జిల్లాలోని పాచిపెంటలో నియమించానన్నారు. అందుకు అనుగుణంగా రి సర్వే పనుల పూర్తిలో భాద్యతలను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. విశ్రాంతి అనంతరం కుటుంబం సభ్యులతో అధిక సమయం వెచ్చించి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం దుస్సలువతో ఆవాల సూర్యనారాయణ దంపతులను సన్మానించారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ జి.కేశవ నాయుడు, ఎస్డిసి ఆర్.వి.సూర్యనారాయణ, ఆర్డీఓ కె.హేమ లత, రెవెన్యూ సంఘ అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి, రెవెన్యూ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపకరణాలు పంపిణీ

విశాలాంధ్ర - బెలగాం : విజయనగరం విశ్వకళా పరిషత్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు చింతలపూడి త్రినాధరావు ఆధ్వర్యంలో విజయనగరం విశ్వకళా పరిషత్, వనితా వాకర్స్ క్లబ్ ఫోర్ట్ శాఖ, గురజాడ బ్రాహ్మణ సమాఖ్య, తిలక్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉపకరణాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం విజయనగరం పట్టణంలోని యూత్ హాస్టల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కోమిరి కృష్ణమూర్తి (హెడ్ కానిస్టేబుల్-1273) సేవలకు మెచ్చి ఆ సంస్థ సభ్యులు గజమాలతో శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్వకేట్, మాజీ జాతీయ వాకర్స్ క్లబ్ గవర్నర్ ఫోరెస్ రాజు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి సుభద్రదేవి, కందాళ సాయిబాబా, టి.మహేశ్వరరావు, రామకృష్ణ, కొత్తలి ఎర్రినాయుడు, బెల్లాపు సత్యనారాయణ, మానవహక్కుల జిల్లా అధ్యక్షులు ఎస్.అచ్చిరెడ్డి, రౌతు నారాయణప్పడు (రాణా మాస్టర్) తదితరులు పాల్గొన్నారు.

3 తేదీ లోగా దరఖాస్తు అందజేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజికల్ ఎడ్యుకేషన్,లైబ్రరీయన్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల.చలపతిరావు తెలిపారు.ఈ ఉద్యోగాలు గెస్ట్ ఫ్యాకల్టీ పద్ధతిన తీసుకోవడం జరుగు తుందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు వేతనం చెల్లించబడుతుందని ఆసక్తి గల అభ్యర్థులు జూలై మూడవ తేదీ లోగా వారి దరఖాస్తులను కళాశాలకు అందజేయాలన్నారు.

గల్లంతయిన మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - కొమరాడ : శనివారం సాయంత్రం, జంజావతి నది స్థానానికి వెళ్లి కాలు జారిపోవడంతో నదిలో నీరు ఎక్కువ ఉండటంతో మునిగిపోవడంతో భీమ దాసు అనే వ్యక్తి మృతి చెందాడు ఎస్ఐ కే నీలకంఠం తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు వయసు 60 సంవత్సరాలు మృతుడు సొంత గ్రామం విజయనగరం జిల్లా బొండపల్లి మండలం గరుడబిల్లి గ్రామం గత కొద్ది రోజులుగా పని కోసం కొమరాడ మండలం చిన్న కేర్జల పంచాయతీ బంజు కుప్ప గ్రామం దగ్గర ఉన్న కేసర్ దగ్గర పనిచేస్తున్న శనివారం సాయంత్రం జంజావతి నది స్థానానికి వెళ్లి కాలుజారిపోవడంతో నదిలో మునిగిపోయాడు తోటి వారు ఎంత ప్రయత్నం చేసిన నదిలో నీరు ఎక్కువ ఉండటంతో ఫలితం లేకపోయింది వెంటనే స్థానికులు కుటుంబ సభ్యులకి తెలపగా ఆదివారం కుటుంబ సభ్యులు కొమరాడ పోలీస్ స్టేషన్ మృతుడు కుమారుడు బాబురావు ఫిర్యాదు చెయ్యగా పోలీసు వారు వెంటనే స్పందించి నది దగ్గరకెళ్ళి వెతగ్గా నదికి సుమారు 100 మీటర్ల దూరంలో దాసు మృతదేహం దొరికిందని ఎస్సై కే నీలకంఠం తెలిపారు.

జీసీసీ మేనేజర్ చెట్టి మోహన్ పదవి విరమణ

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : అల్లూరి జిల్లా ముంచింగి పుట్టు మండలం కేంద్రంలో గల గిరిజన సహకార సంస్థలో సుదీర్ఘకాలం 38 సంవత్సరల పాటు పాటు వివిధ హెూదాల్లో పని చేసి మేనేజర్ స్థాయిలో ఎదిగి తన సర్వీసులలో ఎటువంటి రిమార్కు లేకుండా ఆదివారం పదవి విరమణ పొందిన జిసిసి మేనేజర్ చెట్టి మోహన్, సుబ్బలక్ష్మి దంపతులకు మండల గిరిజన విలేకరులు (ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంఘం) దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. స్థానిక కళ్యాణ మండపంలో ఆదివారం జిపిసిఎం సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో మండల గిరిజన విలేకరులు పాల్గొని ఉద్యోగ విరమణ పొందిన చెట్టి మోహన్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. జిపిసిఎం సంస్థలో ఆయన అందించిన సేవలు అభినందనీయం అని ఆయన శేష జీవితం సంతోషంగా సాగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఆర్ఏ మండల అధ్యక్షుడు రెయ్యల నాగభూషణం, కార్యదర్శి కూడ మోహన్, కోశాధికారి పాంగి భాస్కర్ రావు, సభ్యులు గంపరాయి కోటేశ్వరరావు, కూడ అనిల్, చెండా మత్స్యరాజు, సమరెడ్డి శంకర్‌రావులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వినతి

విశాలాంధ్ర - సీతంపేట : పాలకొండ టీడీపీ ఇంచార్జ్ పడాల భూదేవి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విజయవాడ పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించాలని వినతి అందించారు. చాలా ఏళ్లుగా పరిస్కారం కాకుండా వున్నా తోటపల్లి కాలువల ఆధునికరణ, జంపరకోట రిజర్వాయర్, సవర భాషా వాలంటీర్ల సమస్యలపై, టీడీపీ కార్యకర్తలపై వైసీపీ పెట్టిన తప్పుడు కేసుల గురించి, గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పన గూర్చి చర్చించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజకీయ ప్రేరేపిత కేసులు వెంటనే ఎత్తివేసే విధంగా చేస్తామని అన్నారు అలాగే పైన అంశాలపై సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు అన్నారు.

షాపింగ్ మాల్లో నిబంధనలు బేఖాతరు

మున్సిపల్, అగ్నిమాపక అనుమతులు లేకుండానే ప్రారంభోత్సవాలు

ఆ అనుమతులతో మాకు సంబంధం లేదంటున్న విద్యుత్ శాఖ అధికారులు

ప్రమాదం సంభవిస్తే బాధ్యత ఎవరిది అంటున్న ప్రజలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పట్టణంలో వ్యాపార, వాణిజ్య సంస్థలు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.లాభాపేక్ష, ధనార్జనే ధ్యేయంగా పార్వతీపురం పట్టణ వ్యాపారులు వారి వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగించుకుంటున్నారు. విషయానికొస్తే ఒక వ్యాపారం ప్రారంభించాలంటే ఆ వ్యాపారం ప్రారంభానికి కొన్ని ప్రభుత్వ శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్న విషయాన్ని కూడా ఇక్కడ వ్యాపారులు పక్కనపెట్టి వారి వ్యాపారాలను రాజకీయ పలుకుబడులతో సాగించుకుంటున్నారు. పార్వతీపురం జిల్లా కేంద్రం అయిన తర్వాత పుట్టగొడుగుల్లా షాపింగ్ మహల్‌లు పుట్టుకొస్తున్నాయి. వాస్తవానికి పట్టణంలో ఉన్న ఏ షాపింగ్ మహల్ కు కూడా పూర్తిస్థాయిలో ప్రభుత్వ శాఖల అనుమతులు లేవని చెప్పక తప్పదు.నిరంతరం ప్రజలతో రద్దీగా ఉండే షాపింగ్ మహల్ కు ముందుగా ఆ షాపింగ్ మహల్ భవనానికి మున్సిపల్ ప్లాన్ అప్రూవల్ తో కూడిన అనుమతి ఉండాలి. మున్సిపల్ అధికారులు ఇచ్చిన ప్లాన్ అప్రూవల్ లో బిల్డింగ్ యొక్క నాణ్యత పొందుపరిచిన ధ్రువీకరణ పత్రం అందజేస్తారు.ఈ ధ్రువీకరణ పత్ర ఆధారంగా అగ్నిమాపక శాఖ వారు బిల్డింగ్ పరిశీలన చేసిన అనంతరం ఫైర్ అండ్ సేఫ్టీ సర్టిఫికెట్‌ను అందజేస్తారు. అనంతరం విద్యుత్ శాఖ వారు పూర్తిస్థాయిలో విద్యుత్ ను అందజేయాల్సి ఉంది.కానీ పట్టణంలోని ఏ షాపింగ్ మహల్ కు కూడా పూర్తిస్థాయిలో ప్రభుత్వ శాఖల అనుమతులు లేవన్నది అక్షర సత్యం.ఆదివారం పట్టణ ప్రధాన రహదారిలో ప్రారంభమైన వైస్య రాజ్ జ్యువెలరీ షాపు కు కూడా ప్రభుత్వ అనుమతులు పూర్తిస్థాయిలో లేవనే అర్థమవుతుంది.ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఉన్న జువెలరీ షాప్ ను సాక్షాత్తు ప్రజాప్రతినిధులైన శాసనసభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్ ప్రారంభిస్తే అనివార్య పరిస్థితుల్లో షాపింగ్ మహల్‌లో ప్రమాదం సంభవిస్తే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని పలువురు పట్టణ ప్రజల ప్రశ్నిస్తున్నారు.

మున్సిపల్ అనుమతులు లేవు : టిపిఓ కనకారావు

పట్టణ ప్రధాన రహదారిలో ప్రారంభమైన వైశ్యరాజు జువెలర్స్ షాపుకు సంబంధించి ఎటువంటి మున్సిపల్ అనుమతులు మంజూరు చేయబడలేదని పట్టణ ప్రణాళిక విభాగ అధికారి పి.కనకారావు తెలిపారు. ఆ భవనానికి సంబంధించి ప్లాన్ మంజూరుకు యజమాని ఎటువంటి దరఖాస్తు చేయని కారణంగా అనుమతులు తీసుకోని కారణంగా నోటీసు అందజేయడం జరిగిందన్నారు.

సేఫ్టీ సర్టిఫికెట్ ఇవ్వలేదు : జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనుబాబు

వైశ్యరాజ్ జువెలరీ షాపుకు సంబంధించి ఎటువంటి అగ్నిమాపక సేఫ్టీ సర్టిఫికెట్ ను మంజూరు చేయలేదని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనుబాబు తెలిపారు. వాస్తవానికి సేఫ్టీ సర్టిఫికెట్ అనేది మున్సిపల్ అనుమతి పత్రములో ఒక భాగమని మున్సిపల్ అనుమతి మాత్రమే ఈ వ్యాపార భవనానికి లేనప్పుడు సేఫ్టీ సర్టిఫికెట్ మంజూరు చేయడం జరగదన్నారు. వాస్తవానికి పార్వతీపురం పట్టణంలో ఏ షాపింగ్ మహల్ కూడా ప్రత్యేకంగా సేఫ్టీ సర్టిఫికెట్ తీసుకున్న దాఖలు లేవని ప్రమాదం జరిగితే సంబంధిత యజమాని బాధ్యత వహించవలసి వస్తుందన్నారు.

జిపిసిఎం సొసైటీ సంస్థ మేనేజర్ చెట్టి మోహన్ పదవి విరమణ

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : అల్లూరి గిరిజన సహకార సంస్థలో 38 ఏళ్లుగా సుదీర్ఘ కాలం పాటు వివిధ హెూదాలలో అంకితభావంతో విధులు నిర్వర్తించి ఎనలేని సేవలందించిన ముంచింగి పుట్టు జిపిసిఎం సొసైటీ సంస్థ మేనేజర్ చెట్టి మోహన్ ఆదివారం ఉద్యోగ విరమణ పొందారు. మండలంలో గల దారెల పంచాయతీ కేంద్ర గ్రామానికి చెందిన ఆయన గిరిజన సహకార సంస్థలో 1986 వ సంవత్సరంలో సేల్స్ మేన్ గా ఉద్యోగంలో చేరి 38 ఏళ్ళు పాటు అంకిత భావంతో పని చేస్తూ అంచెలంచెలుగా ఎదిగి సంస్థలో మేనేజర్ స్థాయి వరకు ఆయన ఎదిగారు. పదవి విరమణ సందర్భంగా జిపిసిఎం సొసైటీ గోదాము సూపర్డెంట్ పాంగి కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కళ్యాణ మండపంలో జిసిసి సిబ్బంది వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ జిపిసిఎం సంస్థలో ఆయన చేసిన సేవలు వెల కట్టలేనివని, సంస్థలో విధులు నిర్వహిస్తూ మండల ప్రజలకు ఎంతో దగ్గర అయ్యారన్నారు. తన పదవి కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయని,ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమని అన్నారు. జిసిసి సంస్థలో మోహన్ అందించిన సేవలు అభినందనీయమని, ఆయన శేష జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం జిపిసిఎంఎస్ సిబ్ అనంతరం మోహన్, సతీమణి సుబ్బలక్ష్మి దంపతులకు పలువురు దుశాలువాలు కప్పి, జ్ఞాపికలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలివ్వండి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రజలకు అత్యంత ప్రాధాన్యతలైన మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన సమగ్ర ప్రతిపాదన లను అందజేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోబిక, ఐటి డిఎ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, వైద్య, ఆరోగ్య, ఐ సి డి ఎస్ అధికారులతో సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) పనుల కల్పనకు విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వానికి సామాజిక బాధ్యతగా సహకారం అందించేందుకు ఎన్ పి సి ఐ ఎల్ భాగస్వామ్యంతో ప్రజలకు అత్యంత మేలు జరిగే మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ముందుకు వచ్చిందన్నారు. జిల్లా పరిధిలోని ఆయా ప్రాధాన్యతలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలను పంపించాలని స్పష్టం చేశారు. జిల్లాలో గర్భిణీ స్త్రీలకు వసతి గృహం, బ్లడ్ కంపోనెంట్ యూనిట్, హెచ్ బీ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు మిషన్ లను ఏర్పాటు చేయడం వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారిని వాగ్దేవి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ వెంటనే ప్రతిపాదనలను పంపించాలని సూచించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎన్ పి సిఎల్ పరిశ్రమ చీఫ్ ఇంజనీర్ కె.ఎస్.బి.ఎస్.వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పనసతో పలు రకాల వంటకాలు

చిన్న తరహా పరిశ్రమగా అభివృద్ధి పరిస్తే స్థానికులకు అద్భుతమైన ఉపాధి

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంతంలో విరివిగా లభించే పనస తో పలు రకాల వంటకాలు చేయవచ్చునని, తద్వారా చిన్న తరహా పరిశ్రమగా అభివృద్ధి పరిస్తే స్థానికులకు అద్భుతమైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చునని కిసాన్ నెక్ట్స్ సంస్థ ఫౌండర్ రాజేష్ అన్నారు. మన్య ప్రాంతంలో ప్రస్తుతం లభిస్తున్న పనసతో వివిధ వంటకాలను ఎలా తయారు చేయాలో స్థానిక గిరిజన మహిళలకు విశాఖకు చెందిన కెవికె సంస్థ ద్వారా శిక్షణ పొందిన గిరి మహిళలు పొందుతున్న ఉపాధి అవకాశాలను గురించి తెలుసుకునేందుకు వచ్చిన రామకృష్ణ అనే వ్యక్తి రాజు పాకల గ్రామ సమీపంలో పలువురు గిరి మహిళలు పనస తో తయారు చేస్తున్న పలు రకాల వంటకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో కిసాన్ నెక్ట్స్ ఫౌండర్ రాజేష్ మాట్లాడుతూ మన్య ప్రాంతంలో సుమారు 750 మంది గిరి రైతులు ఎఫ్ బి ఓ గా ఏర్పడి గత ఏడాది కొంతమంది గిరి మహిళలు వీసీటీ కేవీకే వారి ద్వారా పనసతో వివిధ వంటకాలు చేసే శిక్షణ పొందారన్నారు. గత ఏడాది అనుభవంతో ప్రస్తుతం పనసతో పచ్చళ్ళు తయారు చేసే కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టారన్నారు. ఇందులో భాగంగా పనసకాయను బాగా చెక్కి కండను ముక్కలుగా కోసి బాగా వేయించి పచ్చళ్ళు తయారు చేయడమే గాక తొనలను చిప్స్ గాను, పిక్కలను ఉడికించి పొడిగా తయారుచేసి తద్వారా బిస్కెట్లు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఉత్పత్తులకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందన్నారు. ఆవకాయ, మాగాయ, గోంగూర, పండుమిర్చి తదితర పచ్చళ్లకు భిన్నంగా ప్రతి ఒక్కరికి ఇష్టమైన పనసతో తయారుచేసిన పచ్చళ్ళను రుచి చూడాలి అనే కోరిక ప్రతి ఒక్కరిలోనూ ఉండడం వలన ఈ పచ్చళ్లకు గిరాకీ ఉంటుందన్నారు. ఇప్పటికే పలువురు గిరి మహిళలు వీటి తయారీలో నిమగ్నమై ఉన్నారన్నారు. ఈ ప్రాంతానికి సంబంధించి శిక్షణ పొందిన ఇందిర, సరోజ లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సాగు ద్వారానే గాక, సహజసిద్ధంగా లభించే పనస తో వివిధ రకాల వంటకాలను తయారు చేయవచ్చనే ఆలోచన సహజంగా తమకు రాలేదని, కెవికె సంస్థ వారి ద్వారా ఈ శిక్షణ పొందడం జరిగిందని, గత ఏడాది జామ్, పచ్చళ్ళు తయారు చేయడం జరిగిందని అవి తిను వారందరూ సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. మన్యంలో సహజ సిద్ధంగా లభించే ఎన్నో ఉత్పత్తులు ఉన్నాయని, వాటి ద్వారా ఈ ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటు చేస్తే స్థానికులకు ఉపాధి కల్పించేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం... వినియోగదారులకు ఇబ్బందికరం

విశాలాంధ్ర - చింతపల్లి : విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడం వినియోగదారులకు ఇబ్బందికరంగా మారింది. ఆదివారం ఉదయం నిలిచిపోయిన విద్యుత్ సరఫరా సాయంత్రం ఐదు గంటల వరకు ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు పునరుద్ధరించక పోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మన్య ప్రాంతంలో చినుకు పడినా, చిరుగాలి వీచినా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడం పరిపాటి. అయినప్పటికీ త్వరగానే పునరుద్ధరించ వలసి ఉంటుంది. కానీ ఆదివారం వర్షపు చినుకులు గాని, చిరుగాలులు గాని ఏమీ లేకపోయినప్పటికీ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పునరుద్ధరించవలసిన ఆ శాఖ ఉద్యోగుల ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆదివారం సెలవు దినము కావడంతో ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్దే ఉండి టెలివిజన్ లలో వచ్చే వివిధ కార్యక్రమాలు తిలకించి ఆనందంగా గడిపే ఆదివారం ఈ విధంగా విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో వినియోగదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్ లేకపోవడంతో బోర్ మోటార్లు పనిచేయక చింతపల్లి వాసులు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ సరఫరా కు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తినా తక్షణమే పరిష్కరిస్తామని ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రకటించడమే తప్ప స్థానికంగా ఉన్న ఆ శాఖ ఉద్యోగులు తదనుగుణంగా చర్యలు చేపడుతున్న దాఖలాలు లేవని ఈ ప్రాంతీయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉద్యోగులు విద్యుత్ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

పశువులు నివాసంగా మారిన రహదారులు

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మారేడుమిల్లి ప్రముఖ పర్యాటక కేంద్రంతో పాటు అంతర్రాష్ట్ర ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాదిగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. నీ ప్రధాన రహదారిపై పశువులు రోడ్డుపై తిష్టవేసి ఉండటంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో పశువులు మంద రోడ్లపై తిరుగుతూ ఇతిష్ట వేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని పలు పలు వాహనదారులు వాపోతున్నారు. వాహనదారులు బిక్కుబిక్కుమంటూ వాహనాలు నడపవలసిన పరిస్థితి నెలకొంది. అనేక మార్లు పలువురి వాహన చోదకులపై పశువులు అడ్డంగా రావడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు లేకపోలేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై తిరుగుతున్న పశువులను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు . పంచాయతీ వారికి అనేకమార్లు మొరపెట్టుకున్న ఫలితం ఫలితం లేదు. పశువులను రోడ్లపైకి నియంత్రించాలని, లేనియెడల సోమవారం రంపచోడవరం గ్రీవెన్స్ లో సంబంధిత శాఖ అధికారులపై ఫిర్యాదు చేయడం జరుగుతుందని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది.